


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 31 మార్చి 2024 | 10 పేజీలు

# మీలో ఒక్కడిగా ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చెస్తా

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

మీలో ఒక్కడిగా ఉంటూ మీ ఇంటి బిడ్డగా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పోశానిపేటకు మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలిచి గ్రామానికి రావడం తో గ్రామస్తులు, కుల సంఘాల సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించినా మీ అందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని (మిగతా 2లో)



నేరస్తులు ఎవరైనా, ఎంతటి వారైనా

# ఖచ్చితంగా శిక్షపడేలా చూడాలి

- పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితగతిన చార్జిషీట్ దాఖలు చేయండి
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**

(వివరాలు 2లో)



# మంచి ఆలోచన.. భవిష్యత్తుకు ప్రణాళిక

### - విద్యార్థుల ఆలోచనలు

**సూర్య, హుజురాబాద్**

శనివారంతో 10వ తరగతి వార్షిక పరీక్షలు ముగిశాయి. ఈనెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు పరీక్షలు ప్రశాంతంగా పలుచోట్ల చిన్నచిన్న సంఘటనలు జరిగిన రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగానే ముగిశాయని చెప్పవచ్చు. 10 సంవత్సరాల సెకండరీ విద్యకు ఈరోజుతో పుల్ స్టాప్ పడింది. పదో తరగతి పరీక్షలు ముగిసా యన్న సంతోషం అందరి పిల్లల్లో కనబడ్డప్పటికీ... కొంతమంది పిల్లలు కాలేజీ లు తెరిచే వరకు ఎలాంటి టూర్లు వెళ్లాలి... ఎంజాయ్ ఎలా చేయాలని అనుకుంటుండగా, మరి కొంత మంది పాలిటెక్నిక్, గురుకుల ఎంట్రన్స్ కోచింగ్‌కు ఎప్పుడు వెళ్లాలి అని ఆలోచిస్తూ ఉన్నారు. పదో తరగతి పూర్తయ్యే వరకు కొంతమంది పిల్లలకు తాము ఇంటర్ లో ఏ గ్రూపు తీసుకోవాలి, భవిష్య త్తులో ఏం చదవాలి అని నిర్ణయించుకుం టుండ



గా కొంత మంది ఏది వస్తే అది చేద్దాం, రిజల్ట్ వచ్చిన తర్వాత అనే విధంగా ఆలోచన ఉంది. చాలా మంది పిల్లలు జరిగిన పరీక్షల్లో తమకు వచ్చే మార్కుల శాతాన్ని లెక్క కడుతుం డగా ఏ సబ్జెక్టుల్లో తాము ఇబ్బంది పడ్డామో..... సెలవుల్లో ట్యూషన్ ద్వారా లేక ఇతర పుస్తకాలు చదవడం ద్వారా మార్పు తెచ్చుకోవాలని కొంతమంది భావిస్తున్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. వారి ఆలోచన విధానాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు (మిగతా 2లో)

జీవన్ రెడ్డి బంగ్లాదేశ్

# ముస్లిం రోహింగ్యాలకు ఎంపీ అభ్యర్థి

### - సంచలన వ్యాఖ్యలు చేసిన అరవింద్

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ శనివారం జగిత్యాల పర్యటనలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పట్టణంలోని వికేబి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేఖరులతో (మిగతా 2లో)



అర్హులైన ప్రతి ఒక్కరికి

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి
- మే 3 నుంచి 8వ తేదీ వరకు బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలి
- 85 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటింగ్
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల విధులతో పాటు, పోలింగ్ రోజున అత్యవసర సేవలు అందించే అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు(మిగతా 2లో)






# నమ్మి ఓట్లు వేస్తే రైతులను నట్టింట్ల ముంచారు

- ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి..
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెద్దపల్లిలో 36 గంటల రైతు నిరసన దీక్ష

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఎన్నికల ముందు చెప్పిన మాయమాటలను నమ్మి ప్రజలు ఓట్లేసి గెలి పిస్తే.. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రైతులను నట్టింట్లో ముంచా రని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాష్ట్రంలో సాగు నీరు అందక ఎండుతున్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ (మిగతా 2లో)



సూర్య దినపత్రిక
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 31 మార్చి 2024


# వేద మంత్రోచ్ఛరణల తో మార్మోగిన మొట్లపల్లి

## - ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి వేద మంత్రోచ్ఛరణల తో మారు మోగింది. అంగరంగ వైభవంగా దేవాలయాల ప్రార ంభోత్సవ మహోత్సవ కార్యక్రమాల ను గ్రామ ప్రజలు ఘన ంగా ప్రారంభించారు. మొదటిరోజు శని వారము శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రారం భోత్సవంతో ప్రారం భమై ఏప్రిల్ 1 వ తేదీ తో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు శ్రీ అంజనేయ స్వామి దేవాలయం కు తండోప తండాలుగా తరలివచ్చి గణపతి పూజ, కలశపూజ , పుణ్యా వాచనం, మంగళ వాయి ద్యాల మధ్య పూర్తి చేసుకొని అక్కడినుండి ఊరేగి ంపుగా



నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి సుబ్ర మణ్యేశ్వర సీతారామచంద్ర లక్ష్మణ ఆంజ నేయస్వామి నాగేంద్ర స్వామి నవగ్రహ పార్వతీ పరమేశ్వర ధ్వజస్తంభ శిఖర సంక ల్పంతో యాగశాల ప్రవేశము నిర్వహించారు. హెూ మాలు, అభిషేకాలు చేశారు.మూడు రోజుల పాటు జరిగే దేవాలయాల ప్రారం భోత్సవాల సంద ర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల మల్ల కౌసల్య శంకర్, మాజీ సర్పంచులు గోనే శ్యామ్, తులా మనోహర్ రావు, మద్దసాని స్వరూప రాజయ్య, కోమాల మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సంఘని నారాయణ ఆలయ కమిటీ సభ్యులు దోమ్మటి రవి, జంగా ప్రభాకర్ రెడ్డి, గాజర్ల వెంకటేష్, దోమ్మటి భాస్కర్, గాజర్ల శ్రీని వాస్, ముద్దసాని సమ్మయ్య, అలుగువెల్లి రమణా రెడ్డి, సంగని తిరుపతి, అలుగువెల్లి సంపత్ రెడ్డి, ముదసాని రాజేశం, సంఘని శ్రీనివాస్, అను ముల బుచ్చ య్య, వేద పండి తులు తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు నిటూ ్టరి సతీష్ శర్మ, దుద్దిల్ల మనో హర్ శర్మ తోపా టు పలువురు వేద పండితులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు.

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు అని పలువురు తోటి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అన్నారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని ఆరంభించాల్సిన అవసరం ఉంటుం దని వక్తలు అన్నారు. కమాన్ పూర్ మండల విద్యాధికారి పల్లేపాటి సంపత్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం కమాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తన జీవిత కాలంలో పని చేసి విరమణ అనంతరం ప్రశాంత జీవి తాన్ని తన కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. తన విధి నిర్వహణ బాధ్యతల్లో విద్యార్థులను ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చినారన్నారు. ఆయన ఆశయ సాధనలో మేము.. మా ముందు రాబోయే ఉపాద్యాయులు ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.సరల రిటైర్డ్ హెచ్ఎం రవీందర్ సారయ్య రామ్మోహన్ రావు సాయి రెడ్డి జి సత్యనారాయణ రెడ్డి రాజేశ్వరరావు రాజేశ్వరరావు మొగరం సుధాకర్ రాంబాబు రాంబాబు సతీష్ రమేష్ నఫీజ్ పాష శంకర్ వెంకటస్వామి రజని వందన రజిత కుమారి తులసి లీల ఉపా ద్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బర్ల రాజక్క నేత్రదానం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజక్క మరణించగా సదాశయ ఫౌండేషన్ సెంటినరీ కాలనీ కన్వీనర్ వీరి బంధువైన ఐలి మధు నేత్రదానం గురించి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో ఎల్ వీపీ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ ఉపేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ-బ్యాంక్ కు పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుటకు సహకరించిన కుమారులు బర్ల లింగయ్య, సదానందం, కూతురు కనకక్క లకు, కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టీ. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రాష్ట్ర మీడియా కార్యదర్శి కె.యస్.వాసు, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, సీ ఎన్ సీ కార్యదర్శి కె. సమ్మయ్య, గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.



## శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పోషకాహారం తీసుకుంటూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండా లని, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధి కారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దకల్వల క్యాంపు వద్ద మదర్ తెరిసా ఇంజనీరింగు కళాశాలనందు బేటి బచావో, బేటి పడవ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్ర మంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మానసిక వైద్యులు డా.మధుకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసికంగా ధైర్యంగా ఉండలని, శరీరకంగా మానసికంగా ఆరోగ్యం వుంటేనే పూర్తి ఆరోగ్యంతో వున్నట్టు అని అన్నారు. వివిధ రకాల మానసిక సమస్యల గురించి, తీసుకో వలసిన జాగ్రత్తల గురించి పిల్లలకు వివరించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. -పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎం.ఎల్.హెచ్.పి అభినయ్, హెచ్.ఈ. మధుసూదన్, యుడిసి ప్రవీన్ కుమార్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులవివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిపోద్దిన్ అన్నారు. కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్ర మాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాటా ్లడుతూ గ్రామాల్లో కలిసికట్టుగా ఉండాలని కుల వివక్ష చూపకూడదు అని అన్నారు. దేవాలయాల్లో వివక్ష చూపకూడదని ప్రతి ఒక్కరికి దేవాలయంలో వచ్చేలా చూడాలని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాన్పూర్ తహసిల్దార్ ఎండి. ఆరీపుద్దీన్, కమాన్ పూర్ ఎస్.ఐ -2 జక్కు రవళి, ఏఎస్ఐ బాలాజీ నాయక్ , హాస్టల్ వార్డెన్ వెంకట స్వామి ,మానవ వికాస వేదిక రాష్ట్ర కళామండలి అధ్యక్షులు దాసరి రామస్వామి , పొనగంటి రవి , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య , లింగాల గ్రామం స్త్రీలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ కార్మికుల మౌన నిరసన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు, అధికారుల వేధింపులతో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన గుమస్తాగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుడు ముఖ్య ప్రసాద్ ఆత్మహత్య యత్నం చేసుకున్నాడని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు మౌన నిరసన తెలిపారు.అంజనాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి వేధించగా ముఖ్య ప్రసాద్ ఆత్మహత్యయత్నం చేసుకున్నాడని, గ్రామపంచాయతీ కార్మికుడు ముఖ్య ప్రసాద్ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని, ఆ కార్మికుడికి మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటన పై కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ ముందు ప్లాకార్డులతో సిబ్బంది మౌనం పాటించి నిరసన తెలిపారు.

## పాస్టర్ రక్తదానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని క్రైస్తవ సమాజం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేస్తున్న నేపథ్యంలో భిన్నంగా ఓ పాస్టర్, స్వచ్ఛందంగా రక్తదానం చేసి క్రైస్తవ సమాజాన్ని ఆలోచింప చేశాడు.ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన యేసు ప్రభువు మరణాన్ని, పునరుత్థానాన్ని స్మరిస్తూ మండలంలోని హన్మంతునిపేటకు చెందిన యజ్ఞ ఎంలైట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, పాస్టర్ పల్లె శాంతిరాజ్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో శనివారం రోజున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరతలో ఉన్న పేదవాళ్లకు సహాయం చేయడంలో... ప్రభువు చెప్పిన "నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు" అనే మాటను నెరవేర్చినట్లుగా ఉంటుందని అన్నారు. క్రైస్తవ యువత అవసరతలో ఉన్న పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చాడు.

**పాస్టర్ కు ప్రశంస పత్రం ..**

శాంతిరాజ్ ఇచ్చిన రక్తం అనారోగ్యంగా ఉన్న పేదవానికి ఉపయోగ పడుతుందని గుర్తించిన బ్లడ్ బ్యాంక్ వారు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

## సమాజ శ్రేయస్సు కోసమే కవులు కృషి చేయాలి

### - కవి రావికంటి రామయ్య గుప్త వర్ధంతి సభలో వక్తలు



**సూర్య మంథని**

సాహిత్య సాంస్కృతిక విద్యా రంగాలలో చేసిన సేవాభావం స్ఫూర్తి బాటలో పయనించిన కవి రావికంటి రామయ్య గుప్త ను వక్తలు ప్రశంసి ంచారు. స్వర్గీయ రావికంటి రామయ్య విరచిత సాహిత్య ప్రక్రియను ఆయన పదో వానవ వర్ధంతి కార్యక్రమంలో పలువురు కొనియాడారు. మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజ్వ ల్లన చేసి మాలాలంకరణ గావించి, ఆయన స్మృత్యర్థం మౌనం వహించారు. సామాజిక సాంస్కృతిక విద్యా ఆధ్యాత్మిక ధార్మిక రంగాలలో ప్రభావితం చేసిన అను భూతులను సోదహరంగా వివరించారు. రావికంటి రామయ్య గుప్తా గారి స్వీయ సమగ్రత పాఠ్యపుస్తకాల లో ప్రచురించిన విషయాన్ని అనేకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో తాటి బుచ్చన్న గౌడ్, శశిభూషన్ కాచే ,భోగోజు శ్రీనివాసు, అల్లం వీరయ్య, ఒల్లాల అశోక్, సర్వబాపు, రేపాల రమేష్, మాడిశెట్టి సుదర్శన్ , నారమల్ల లక్ష్మన్ తదితరులు పాల్గొని కవి రావికంటి రామయ్య గుప్తను స్మరించుకున్నారు.

# రిజిస్ట్రేషన్ కోసం వస్తె ఛాయ్ నీళ్ళు మోపిచ్చిర్రు

## -తహసీల్దార్ సిబ్బంది తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**సూర్య కొడిమ్యాల**

రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయం కు వెళ్తే అక్కడ ఉన్న సిబ్బంది ఛాయ్, నీళ్లు మోపిచ్చిన సంఘటన శనివారం రోజు జరిగింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల తహసీల్దార్ కార్యాలయంకు భూమి రిజిస్ట్రేషన్ కోసం పూడూరు గ్రామానికి చెందిన మల్లేశం శనివారం రోజు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాడు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం కావడంతో అక్కడే వెచి ఉన్నాడు. కార్యాలయంకు వచ్చిన ప్రజలను గౌరవించి వారికి సంబందించిన పనులను చేయాల్సిన సిబ్బంది మండల ప్రజలను అగౌరపరుస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం





సిబ్బంది వారు చేయా ల్సిన పనులను వాటర్ బబుల్, లో వాటర్ ఫ్లాస్క్‌లో టీ తెమ్మని తన పని కోసం వచ్చిన మల్లేశంకు ఆర్డర్ వేసారు. చేసేదేమీ లేక బయటకు వెళ్ళి తీసుకోని వచ్చాడు. పని కోసం ప్రభుత్వ కార్యాలయంకు వస్తే సిబ్బంది ఉన్నా కూడా బయటి వ్యక్తులతో ప్రజలతో పని చేయించడం పట్ల మండల ప్రజలు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కట్టే పన్నుల తో జీతాలు తీసుకునే తహసీల్దార్ సిబ్బంది వారు చేయాల్సిన పనులను తమ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలతో ఈ విధంగా పనులు చేపిస్తున్నన్న సిబ్బంది తీరు పై అసహనం వ్యక్తం చేస్తూ వారి పై తగిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్‌లో ఇలాంటి సంగటనలు పునరావృతం కాకుండా చూడాలని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలను సిబ్బంది గౌరవించాలని మండల ప్రజలు స్థానికులు జిల్లా అధికారులను కోరుతున్నారు.



# నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

## - సిఅండ్‌ఎండి బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు. శనివారం రామగుండం-3 ఏరియాలోని సైలో బంకర్ ను సందర్శించి బొగ్గు రవాణా చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్.జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు సైలో బంకర్ ద్వారా చేస్తున్న బొగ్గు రవాణా వివరాలతో పాటు, నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సి %డ% ఎం.డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని అధిగమించినందుకు ఆర్.జి.-3 ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. పర్యటనలో భాగంగా వారితోపాటు ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, సి. హెచ్.పీ డి.జి.ఎం. కాశీ విశ్వేశ్వర రావు, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ, మేనేజర్ ఉదయ్ హరిజన్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానిక మాదిగ అభ్యర్థికే కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయించాలి.

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి ఎంపీ స్థానానికి స్థానికుడైన పెర్క శ్యాంకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ మాదిగ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశం, జిల్లా కో కన్వీనర్ పెర్క బానేష్ కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన శ్యాంను ఎంపీ బరిలో నిలిపితే పెద్దపల్లిలో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పెద్దపల్లి అభ్యర్థిగా ప్రకటించిన గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని నిలిపివేసి మాదిగ సామాజిక వర్గానికి చెందిన శ్యాంకు పోటీ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శ్యాంను అభ్యర్థిగా ప్రకటిస్తే మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేసి తన విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ బొల్లి నందయ్య, నియోజకవర్గ ఇంచార్జి చొప్పదండి మల్లేశం, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కాంపెల్లి జీవన్, ఇరుగురాల రాజ నర్సయ్య, కాంపెల్లి తిరుపతి, పుల్లకోళ్ల లింగమూర్తి, దూడ శ్రీధర్, కల్లెపెల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.






# 'ఖని' లో రన్ ఫర్ జీసస్

**సూర్య-గోదావరిఖని:**

గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఇక్కడి మున్సిపాలిటీ జంక్షన్ నుండి ప్రారంభమైన ఈ రన్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా వరకు సాగింది. ఏసుక్రీస్తు బైబిల్ ద్వారా అందించిన బోధనలు ఎంతో పవిత్రమైనవని, సేవా నిరతిని, త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు ఏసుక్రీస్తు అని గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గ ప్రజలకు మరింతగా సేవ చేసే భాగ్యాన్ని, అవకాశాన్ని ఏసుక్రీస్తు తనకు కల్పించాలని, సామాన్య ప్రజలకు ఉపయోగపడే, మేలు చేసే కార్యక్రమాల విషయంలో ఎక్కడా కూడా రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి తాను ఉన్నానని, ఎవరిని ఆరోపణలు చేసినా అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని రాజ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు చర్చి లకు సంబంధించిన పాస్టర్లు, మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తె మట్టెలు అందజేత

**సూర్య శంకరపట్నం**

మండలంలోని ధర్మారం గ్రామ నివాసి దేవునూరి భూమయ్య -నర్సమ్మ గార్ల కుమార్తె(శ్యామల )వివాహం శనివారం రోజున జరిగింది ఈ సందర్భంగా కరీంనగర్ డైరీ సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ కళ్యాణ వేదికలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతిరెడ్డి వెంకట్ రాజిరెడ్డి, కార్యదర్శి కృష్ణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాజీనామా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల రోజా - రాములు శనివారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామాను కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణా కి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకులమని, కార్యకర్తలాగ 2013 నుండి కష్టపడ్డామని పేర్కొన్నారు. కానీ మా వ్యక్తిగత విషయంతో పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు.

# ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయించండి

## - బండి సంజయ్ కు 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి నాయకుల వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్సీ ఉప కులాలకు తక్షణమే కార్పొరేషన్ ను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కోరింది. ఈ మేరకు శనివారం కరీంనగర్ లో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని వాపోయారు. తక్షణమే ఉప కులాలకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బైరి వెంకటేశంను ఛైర్మన్ గా నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

## మూడవరోజు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు శనివారంతో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గౌడ కులస్తులు కమాన్ పూర్ గ్రామంలో జోగు తిరుగుడు కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం లోని వాడ వాడలా ఇల్లుళ్ళు జోగు నిర్వహించారు. లేకుం డా ఇందులో భాగంగా కిష్టం పల్లె పిల్లిపల్లె బాపూజీ నగర్ హనుమాన్ నగర్ తదితర ప్రాంతాల్లో జోగు తిరిగారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



# రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలి

## - తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో రెండు గ్లాసుల ధోరణిని అవలంబించినట్లయితే సత్వరమే విడనాడాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా అన్నారు. గురువారం కాల్వరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. దళిత వాడల్లో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత తోనే వివక్ష దూరమవుతుందన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎస్సై బి ఓంకార్ యాదవ్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, మెడికల్ ఆఫీసర్ భావన, ఆర్ ఐ ఉదయశ్రీ, ఏఈఓ రాజు,పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు ఉమామహేశ్వర్,పాల రాజేశం, కార్యాలయ సిబ్బంది విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటిన గ్రూప్ ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో గ్రూప్ ఉచిత శిక్షణకు ఎంపికైన షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ, యువకుల ధ్రువపత్రాల పరిశీలన ఏప్రిల్ 1న జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా గ్రూప్స్ I, II, III& IV లలో స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ లో రాష్ట ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపిక కాబడినటువంటి షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. గ్రూప్ శిక్షణకై ఎంపికైన యువతీ, యువకుల ధ్రువ పత్రాల పరిశీలన ఏప్రిల్ 1న పెద్దపెల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి ప్రక్కన ఉన్న సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయనందు ఉదయం 11 గంటలకు పరిశీలిస్తారని అభ్యర్థులు సకాలంలో హాజరై తమ ధృవ పత్రాలను సమర్పించాలని తెలిపారు.


# సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
ఆదివారం 31 మార్చి 2024


## సంక్షోభ నివారణకు ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్తాం

### -చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించేందుకు అన్ని పార్టీలను కలుపుకొని ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్తామని చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి అన్నారు. శనివారం సుభాష్ నగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటీయుసీ అనుబంధ చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘం ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ గత పాలకుల తోపాటు ప్రస్తుత ప్రభుత్వ నిర్వాహకం ఫలితంగా సంక్షోభంలో కోరికపోయిందన్నారు. గత 45 రోజులుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ పూర్తిగా స్తంభించిపోయిందని,ఫలితంగా కార్మికులు, వైపని కార్మికులు ,వార్పిన్ కార్మికులు, గుమస్తాలు, వస్త్ర పరిశ్రమపై ఆధాం పడిన అన్ని రంగాల కార్మికులు ఉపాధి లేక కుటుంబాలకు కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు గతంలో నడిపిన బతుకమ్మ చీరల ఆర్డర్లకు సంబంధించిన పెండి ంగ్ బకాయిలు రాకపోవడంతో పాటు విద్యుత్ సబ్సిడీ సమస్య జటిలం అవడంతో మర మగ్గాలు మూగబోయాయని అన్నారు.గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ సమస్య పరిష్కారానికి ప్రయత్నించడం లేదని ధ్వజమెత్తారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంబం ధిత శాఖ టెస్కో డైరెక్టర్ అలుగు వర్షిని లను ఎన్నిసార్లు కలిసినా సమస్యను దాటవేసే ప్రయత్నం చేస్తున్నారే గాని, క్షేత్రస్థాయిలో కార్మికుల కుటుంబాల పరిస్థితి అర్థం చేసుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కారం చేయకపోతే అన్ని రాజకీయ పక్షాలను, కార్మిక సంఘాలను ఐక్యం చేసి భవిష్యత్ పోరాటాలు ఉధృతం చేస్తామని పంతం రవి హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు,సంఘం అధ్యక్షులు అజ్జ వేణు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## పార్టీలు మారే నాయకులు పదవులకు రాజీనామా చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్టీలు మారే నాయకులు కడియం శ్రీహరి, కేశవరావులు తమ పదవులకి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కేశవరావు లకు నైతిక విలువలు ఉంటే తమ పదవులకి రాజీనామా చేసి మరో పార్టీలోకి వెళ్లాలని అన్నారు.కడియం శ్రీహరిని ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యేగా గెలిపించారంటే అది బిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చూసి గెలిపించారని,కేశవరావును పిలిచి రాజ్యసభ పదవి ఇస్తే నమ్మక ద్రోహం చేశారని అన్నారు.పార్టీలు మారే నాయకులకు దమ్ముంటే రాజీనామా చేసి వేరే పార్టీలోకి వెళ్లాలని డిమాండ్ చేశారు.పార్టీలు మారే నాయకులు వారి వ్యక్తిగత అవసరాల కోసమే తప్ప ప్రజల కోసం కాదని ఎద్దేవా చేశారు.యువత,విద్యార్థులు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్,కేటీఆర్ ల వెంటే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పోతర్ల వంశీ,రుద్రవేణి ధనుష్,నడిమెట్ల సందీప్, కోడం వెంకటేష్,ఒగ్గు అరవింద్ తదితరుల పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చొప్పదండి ప్రకాష్,పిసిసి అధికార ప్రతినిధి నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై కక్షపూరితంగా బిజెపి పార్టీ ఈడి, ఐడీల పేరుతో కాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని మండిపడ్డారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిజెపి ప్రభుత్వం విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పట్టుకొని కాంగ్రెస్ పార్టీకి నోటీసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య శివప్రసాద్,గడ్డం నరసయ్య,సంగీతం శ్రీనివాస్,యేల్లె లక్ష్మీనారాయణ,మ్యాన ప్రసాద్,కాముని వనిత, వెలుముల స్వరూప,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**

చీర్లవంచ గ్రామ పంచాయతీ లో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమము నిర్వహించి,ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి,ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమములో స్థానిక ఎంపీటీసీ నలువాల రేణుక జలంధర్,ఎంపిడిఓ జోగం రాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు, సాంఘిక సంక్షేమ అధికారి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పోలీస్ సిబ్బంది,గ్రామ స్థాయి అధికారులు, అంబేడ్కర్ సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్లో తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లిలోని మైనార్టీ హాస్టల్, బద్దెనపల్లి లోని గురుకుల హాస్టల్లో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ వీర బుచ్చయ్య డి.పి.ఓ తనిఖీ చేశారు. నేరెళ్లలోని సోషల్ వెల్ఫేర్, తంగళ్ళ పల్లిలోని ట్రైబల్ హాస్టల్స్‌లను ఎంపీడీవో జోగం రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశానుసారం ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు గురించి తనిఖీ చేశామని, నివేదికలు కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, హాస్టల్ ప్రిన్సిపల్స్ ,వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటిలో క్లోరినేషన్ కలిపే విధానం పై అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి గ్రామ పంచాయతీ నందు రక్షిత మంచినీటి సరఫరా సంబంధించిన నీటిని ఏ విధంగా క్లోరినేషన్ చేయాలని అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు.క్లోరినేషన్ పై అవగహనను మిషన్ భగీరథ ఇంట్రా సహాయక ఇంజనీర్ అనిల్,ల్యాబ్ టెక్నీషియన్స్ క్షుణ్ణంగా వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జోగం రాజు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చదువులో హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయాలి

**సూర్య తంగళ్లపల్లి**



బదనపల్లి గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాల,కళాశాలలో పీఎం శ్రీ పథకంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉత్తమ సేవా పురస్కార గ్రహీత డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 8, 9వ తరగతి విద్యార్థినిలకు ఉన్నత శిఖరాలకు ఎలా ఎదగాలో వివరిస్తూ,అనుకున్న లక్ష్యాలను సాధించాలన్న, చదువు ఒకటే మార్గం అని, చదువులో హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయాలని, గొప్ప వారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా స్ఫూర్తి పొందాలని, మంచి విషయాలను అలవాట్లుగా మార్చుకోవాలని, ఉన్నత వ్యక్తిత్వం కలిగి ఉండాలని ప్రణాళిక బద్ధంగా చదువుతే విజయం సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న-కోటి, తో పాటు అనుచరులు శనివారం హైదరాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజక ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశిని స్వప్న-కోటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. తాను 1995నుండి కాంగ్రెస్ పార్టీ కార్య కర్తగా పని చేశానని, ఎన్ ఎస్ యూఐ మండల అధ్యక్షుడిగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, ఇళ్ళందకుంట ఆలయ చైర్మన్ గా ఉమ్మడి జమ్మికుంట మండలానికి జెడ్పిసిగా పోటీ చేసి ఓడినట్లు తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పని చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి తనకు అండగా నిలిచిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీ వీడాల్సి వచ్చిందన్నారు. కాని మళ్లీ కాంగ్రెస్ కండువ మెడలో వేసుకున్న తర్వాత తనకు గొప్ప అనుభూతి కలిగిందన్నారు. 23సంవత్సరాలు సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో చేసానని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో పార్టీ కోసం పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దొంత రమేష్ ఆరుకాల వీరశలింగం కౌన్సిలర్లు బొంగోని వీరన్న. పోనగంటి సారంగం. దేశిని రాధా సదానందం. ఎలగందుల స్వరూప శ్రీహరి పాల్గొన్నారు

## ప్రైవేట్ హాస్టల్స్ లో మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలి

### - బీసీ సంక్షేమ సంఘం మహిళ నాయకురాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ లో మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి దేవర కొండ సంతోషిని, మానకొం డూరు మండలం అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి డిమాండ్ చేశారు. కరీంనగర్ జ్యోతినగర్‌లోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ ఇంటర్,డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో చాలా హాస్టల్స్ నడుస్తున్నాయని ఇందులో కొన్ని అనిమతి ఉండి కొన్ని అనుమతి లేకుండా నడిపిస్తున్నారని తెలిపారు. చాలా హాస్టల్స్ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థులపై ఎలాంటి నియంత్రణ లేకుండా ఇష్టానుసారం నడిపిస్తున్నారని తెలిపారు.చాలా హాస్టల్స్ విద్యార్థుల మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయకుండా సెక్యూరిటీ గార్డు లేకుండా ఇష్టానుసారం నడిపిస్తున్నారని దీని వలన కొంత మంది విద్యార్థులు అడిగేవారు లేరని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు.చాలా ప్రైవేట్ హాస్టల్స్ వ్యాపార దృక్పథం తో నడిపిస్తున్నారే తప్ప విద్యార్థుల రక్షణ పై ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని అన్నారు. ఇకనైనా అధికారులు ప్రైవేట్ హాస్టల్స్ పై నిఘా ఏర్పాటు చేసి హాస్టల్స్ ఏర్పాటు అనుమతి ఇచ్చేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్టల్స్ మూసివేయాలని అట్టి నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి
# విద్యా కాలేజీలను చంపేద్దామనుకుంటున్నారా?

- 3 ఏళ్లుగా రూ.7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలా? - విద్యార్థులను రోడ్డున పడేస్తారా?
- రేపటితో టోకెన్ల గడువు ముగుస్తోంది. ఆ కాలేజీల పరిస్థితి ఏమిటి? - ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలి
- రేపటిలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయండి - ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎంపి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలకు చెందిన రూ.7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల విడుదలపై ఒక ప్రకటన విడుదల చేశారు.అందులో భాగంగా బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదు. నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారు. గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయి అని అన్నారు.గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదు. రేపటితో (ఈనెల 31నాటికి) టోకెన్ల గడువు ముగుస్తోంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరం అని అన్నారు.



విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులకు సంబంధించి నయా పైసా చెల్లించలేదని అన్నారు.సర్కార్ నిర్వాకంవల్ల ముఖ్యంగా సిబ్బంది జీతభత్యాలు, కళాశాలల అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీల కోసం ఆయా కళాశాలల యాజమాన్యాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయి. ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలే కావడంతో ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తే ప్రైవేటు కాలేజీలను చంపేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కన్పిస్తోంది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి రోడ్డున పడేసే పరిస్థితులు తలెత్తుతున్నాయి అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలి. గత ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను రేపటిలోగా చెల్లించాలి. దీంతోపాటు నిర్దిష్ట గడువు లోగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించడంతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల విషయంలో మరింత మెరుగైన విధానాన్ని అమలు చేయాలని బీజేపీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## కమీషనరేట్ వ్యాప్తంగా పదవి విరమణ పొందిన నలుగురు ఏఎస్సైలు

- ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ కమీషనరేట్‌లో అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్స్‌గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు మొహమ్మద్ నూరుద్దీన్ స్పెషల్ బ్రాంచ్, మొహమ్మద్ బషీరుద్దీన్ మానకొండూర్ పోలీస్ స్టేషన్ , సయ్యద్ మొయినుద్దీన్ ఆర్మ్ రిజర్వు విభాగం, పి చంద్రా రెడ్డి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం నాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యకరం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమీషనర్ గారి చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ముని రామయ్య , రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), సురేష్ (అడ్మిన్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వానాకాలం రబీ కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

- మిల్లర్ల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తా
- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా వ్యవహరించి సహాయ సహకారాలను అందిస్తానని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం రబీ కొనుగోలుపై మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ఇకపై కూడా అదే విధంగా కొనుగోలు జరిగేలా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.ధాన్యం కొనుగోలులో ఖచ్చితంగా ఎఫ్. ఏ.క్యు. ప్రమాణాలను పాటించాలని తెలిపారు. కాప్రా పురుగు వల్ మిల్లర్లు ఎదుర్కొనే సమస్యలపై ఎఫ్ సి ఐ అధికారుల సమీక్షిస్తానని అదేవిధంగా హమాలీ ట్రాన్స్పోర్ట్ తదితర ఇబ్బందులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.రబీలో బాయిల్డ్ రైస్ మాత్రమే చేయడానికి మిల్లర్లు ముందుకు రావడంతో వారి నుండి రిప్రజెంటేషన్ తీసుకున్న కలెక్టర్ దానిని పై అధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. రానున్న రబీ కొరకు మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఇప్పటినుండే చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మిల్లులను తనిఖీ చేస్తానని ఆమె తెలిపారు. ప్రతిరోజు 3873 మిల్లింగ్ టార్గెట్ జరిగేలా చూడాలని, మిల్లింగ్ లో వెనుకబడిన మిల్లర్లు ప్రగతిని సాధించాలని ఆమె పేర్కొన్నారు. గన్ని సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అధికారులు మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించి రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ డిఎస్ఓ గౌరీ శంకర్, పౌరసరఫరాల అధికారి రజినీకాంత్, ఏ ఎస్ ఓ సురేష్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య తంగళ్లపల్లి**

మండేపల్లి గ్రామంలో తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం (TDF) ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్ ను ట్రైనీ Ips రాహుల్ రెడ్డి ప్రారంభించగా ఫైనల్ మ్యాచ్ లో సిరిసిల్ల అర్మెడ్ రిజర్వ్ పోలీస్ టీమ్, అంకుశాపుర్ క్రికెట్ టీమ్ లు పోటీ పడగా ఆర్మ్డ్ రిజర్వ్ టీమ్ విన్నర్ గా, అంకుశపూర్ రన్నర్ గా నిలిచారు.గెలిచిన వారికి రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ నగదు బహుమతి తోపాటు క్రికెట్ కప్ బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. యాంటి డ్రగ్ సోల్జర్ “ యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే యాప్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలనీ కోరారు. ఆటగాళ్లకు ఎస్పీ సర్టిఫికేట్‌లను అందజేశారు. యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి అని తెలిపారు, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని 8712671111 ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ టోర్నమెంట్ TDF “ఆరోగ్యసేవ” ఆరోగ్య సేవా ప్రాజెక్ట్‌లో భాగం, ఇది మాదక ద్రవ్యాల రహిత తెలంగాణను రూపొందించ డానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర యువతకు మరిన్ని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. TDF కెనడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విక్రమ్, క్రికెట్ క్రీడాకారులతో సంభాషించారు. తెలంగాణ అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో, రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో TDF కెనడా పాత్రను హైలైట్ చేశారు. TDF కెనడాకు చెందిన పవన్ కొండం కూడా ఈవెంట్‌ను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన ప్రయత్నాలను విక్రమ్ అభినందించారు.టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్ రెడ్డి మట్లడుతు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు వంటి ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక కార్యకలాపాలలో యువత నిమగ్నం చేయడం ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. TS-NAB డైరెక్టర్ సందీప్ శాండిల్య, సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవను ప్రశంసించారు. భవిష్యత్తులో అవసరమైన సహాయాన్ని అందిస్తానని మాట ఇచ్చారు. 15 రోజుల పాటు జరిగిన క్రికెట్ టోర్నీలో వివిధ గ్రామాల నుంచి 40 జట్లు పాల్గొన్నాయని టోర్నమెంట్ మేనేజర్లు చందు, చింటు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, రూరల్ సిఐ సదన్ కుమార్, ఎస్సై సుధాకర్, tdf అమెరికా పాస్ట్ ప్రెసిడెంట్ మురళి చింతల్పని, tdf అమెరికా బోర్డు మెంబర్స్ శ్రీనివాస్ గిలిపిల్లి, tdf ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్, ప్రతినిదులు చందు, చింటు, జిల్లాలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.







# నష్టపోయిన చిరు వ్యాపారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

## - నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి ఎన్టీపీసీ లోని మేడిపల్లి సెంటర్ గ్రీన్ బెల్ట్ లోని ఆక్రమణలు తొలగిస్తున్న నేపథ్యంలో చిరువ్యాపారులు తమ ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన టౌన్ వెండింగ్ కమిటీ సమావేశంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. రాజీవ్ ఫోర్ లైన్ హైవేకు ఆనుకొని షెడ్లు వేసి వ్యాపారాలు నిర్వహించడం ద్వారా తరచూ ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని తొలగించడం జరుగుతుందని ఆయన వివరించారు. అక్రమంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలలో తగినంత స్థలం లేకపోవడం ద్వారా రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించడం మానుకోవాలని చిరు వ్యాపారస్తులకు సూచించారు. చిరు వ్యాపారుల సౌకర్యార్థం ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లోని పార్కింగ్ స్థలాన్ని కూడా ఉపయోగంలోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను నిర్వహించడానికి శిక్షణ ఇచ్చిన మాదిరిగా సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా చిరువ్యాపారులకు అవగాహన కల్పించాలని కోరారు. రోడ్లు విశాలంగా ఉంటేనే ప్రక్కన ఉన్న చిరువ్యాపారుల వద్ద వినియోగదారులు కొంత సేపు ఆగి కొనుగోళ్లు చేయడం జరుగుతుందని తద్వారా వారి వ్యాపారాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు ఉపయోగంలోకి తీసుకువచ్చి రాజీవ్ రహదారి ప్రమాద రహితంగా తీర్చిదిద్దడానికి, ట్రాఫిక్ స్తంభించి పోయి ప్రజలు ఇబ్బందులు పడకుండా రహదారులను రద్దీ రహితంగా మార్చేందుకు అందరు సహకరించాలని కోరారు. మెప్మా డిఎంసి రజనీ మాట్లాడుతూ వీధి వ్యాపారుల సంక్షేమం కోసం మెప్మా చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలు, వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా బ్యాంకుల సహకారంతో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 14 వేల మంది చిరువ్యాపారులకు చిన్న మొత్తాలను ఋణాలుగా ఇప్పించినట్లు తెలిపారు. అలాగే వెల్డింగ్ జోన్స్ గుర్తించడం, నైట్ షెల్టర్ల నిర్వహణా భాద్యతలు ఏజన్సీలకు అప్పగించడం తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇంకా ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప, నగర పాలక సంస్థ ఎసిపి శ్రీనివాస రావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆంఎంఓ అప్పారావు, సూపరింటెండెంట్ మనోహర్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం తదితరులతో పాటు బ్యాంకు అధికారులు, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు, పలువురు చిరువ్యాపారులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

## - ఎస్సై ఆంజనేయులు

**సూర్య కోనరావుపేట**

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని ఎస్ఐ ఆంజనేయులు కోరారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటు,100 డయల్,పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దొంగలను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని, గ్రామంలోని ఎన్ఆర్ఐ లు, వ్యాపారులు, కుల సంఘాలు, ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న పోలీసులను సంప్రదించాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య యాదవ్, మిర్యాల్కర్ బాలాజీ,వెంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఇప్ప రాములు,పొన్నం తిరుపతి, మల్లయ్య, రాజు, ప్రశాంత్, పర్శారాములు,లింగయ్య, తిరుపతి,రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# పదవి విరమణ పొందుతున్న పోలీసులకు అత్మీయ వీడ్కోలు పలికిన సీపీ

**సూర్య-గోదావరిఖని:**

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ వెంకటేశ్వర్ రావు పీసీఆర్ రామగుండం, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.సత్తయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.అంజయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి.అజిజ్ బేగ్ ను శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక్క ఉద్యోగి జీవితంలో తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా ఆ వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకవస్తాయని అన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న వారు ఎలాంటి సమస్య వచ్చినా అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. రిటైర్మెంట్ అనేది కేవలం తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని, విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించిన వారు ఇప్పుడు కుటుంబంతో సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు, ఏఓ సతీష్, కమిషనరేట్ పోలీసు సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ పొందుతున్న పోలీసులక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## - సీఐ పులి వెంకట్

**సూర్య శంకరపట్నం**



ఎలక్షన్ కోడ్ ఎవరైనా ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవంటున్న. హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, తెలిపారు. శనివారం శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు, గ్రామపంచా యతీ ఆవరణలో గ్రామ ప్రజలకు హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, కేశపట్నం ఎస్ఐ పి లక్ష్మారెడ్డి,లు సందర్శించి ప్రజలతో ఎలక్షన్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ వెంకట్ మాట్లాడుతూ, ఎలక్షన్ కోడ్ అమలులొ ఉన్నందున ఎవరైనా అపరిచితులు గ్రామాల్లో తిరుగుతు,ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘి స్తున్న నేరస్తులను తమ దృష్టికి తీసుకురావాలని, లేదా ఎన్నికల అధికారులకు గాని ఎఫ్ ఎస్ టి టీం అధికారికి గాని సివిజన్ యాప్ ద్వారా లేదా స్థానిక పోలీస్ అధికారులు గాని సమాచారం అందించాలని ఎలక్షన్లు సజావుగా జరుగుటకు తమ వంతు సహకారం అందించాలని ప్రజలకు సీఐ సూచించినారు.

# 'ఖని' బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తౌటం సతీష్

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది తౌటం సతీష్ శనివారం జరిగిన ఆ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించారు. 2024-25 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికల్లో మొత్తం 201 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడి స్థానాన్ని కైవసం చేసుకునేందుకు వేల్పుల మురళీధర్ యాదవ్, సిహెచ్.శైలజ, తౌటం సతీష్ పోటీ పడగా 16 ఓట్ల తేడాతో శైలజ పై సతీష్ గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా రామ్ టెంకి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా పులిపాక ప్రవీణ్ కుమార్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా దూడపాక లింగస్వామి, లైబ్రరీ సెక్రటరీగా ఈ.మహేందర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా గుర్రం నారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా మాట్ల భాను కృష్ణ, చిదురాల రమేష్, ఇరుగురాల సంతోష్, ఏం.వరలక్ష్మి గెలుపొందారు.



# వీణవంక వాసవి క్లబ్ అధ్యక్షునిగా రామిడి శ్రీనివాస్

**సూర్య, వీణవంక**

వీణవంక మండల వాసవి క్లబ్ అధ్యక్షునిగా వీణవంక మండల కేంద్రానికి చెందిన రామిడి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా అల్లెంకి రమేష్, కోశాధికారిగా చందా రవీందర్ లు వాసవి మాత గవర్నర్ల చేత శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కటుకం హరీష్, నియమించబడ్డ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు నిస్వార్థంతో సేవలందిస్తూ వాసవి మాత ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామిడి శ్రీనివాస్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతూ.. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రమేష్, కేదారి, కాలికట్ శ్రీనివాస్, రాజాబాస్కర్, అకినపల్లి శ్రీనివాస్, వీణవంక మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కోటేశ్వర్ తో పాటు వీణవంక మండల ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత మైనర్ బాలుడు అరెస్ట్

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణానికి చెంది న మైనర్ బాలుడు (16) శనివారం హుజురాబాద్ బస్సు డిపో క్రాస్ వద్ద గంజాయితో పట్టుబడగా అతడిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. అతని వద్ద 1 . 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ సర్కిల్లో గంజాయిని విక్రయించిన సేవించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

## - ధర్మారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ చేసిన ఎంపీడీవో శశికళ



**సూర్య కోనరావుపేట**

వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో శశికళ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఎస్సీ హాస్టలను తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్లో కల్పిస్తున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.వేసవిలో ఎండ తీవ్రత ఉన్నందున ఉదయం తొందరగా వచ్చి పనులను చేసుకొని వెళ్లాలని కూలీలకు సూచించారు. కొలతలు, వేతనాలు తదితరులు విషయాలపై కూలీలతో మాట్లాడారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీకాంత్, ఎఫ్ఏ శశికాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిని శిక్షించాలంటూ గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికుల నిరసన

**సూర్య శంకరపట్నం**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామ పంచాయతీ గుమస్తా బొక్యా ప్రసాద్ శుక్రవారం పంచాయతీ కార్యదర్శి వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియో పెట్టాడు, ప్రస్తుతం ఇతని పరిస్థితి విషమంగా ఉంది ఖమ్మం ఆసుపత్రి లో చికిత్స పొందుతూన్నాడు. ఈ ఘటనకు కారణమైన పంచాయతీ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలనీ ప్రసాద్ కు ప్రభుత్వం ఖర్చు తోమెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ, శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు పిలుపు మేరకు శంకరపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ల కార్మికులు గ్రామ పంచాయతీల ముందు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడుఎలుక పెల్లి సారయ్య, మాట్లాడుతూ, కార్యదర్శి వెధింపులకు గురైన గుమాస్తా ప్రసాద్ కు ప్రభుత్వమే వైద్యం అందించాలి పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు గ్రామ సిబ్బంది సిఐటియు మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సారయ్య,సిబ్బంది ఐలయ్య, అంజి, నరేష్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఐటీ నోటీసుల వెనుక బిజెపి కుట్ర

## - కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ

## - సయ్యద్ అఖీల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**02 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల వేళ రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు రావడం, ఈ కీలక సమయంలో తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా కుట్ర చేస్తుందని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడంపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చింది.ఈ మేరకు శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు హాజరై రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కృంగదీయాలని కుట్రలో భాగంగానే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐటీ విభాగం నుండి కాంగ్రెస్ పార్టీకి 1800 కోట్ల రూపాయలు కట్టాలని నోటీసులు జారీ చేయడం జరిగింది అని అన్నారు.రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్రతో ప్రజలకు చేరువైన కాంగ్రెస్ పార్టీని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఈ విధంగా కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, నికార్సైన కార్యకర్తలతో దేశవ్యాప్తంగా పటిష్టంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రజల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీని ఖతం చేయాలనుకున్న నరేంద్ర మోడీ లాంటి నాయకులు ఎంతోమంది చరిత్రలో కనుమరుగై పోయారని ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై ఐటి అధికారుల చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.





### సయ్యద్ అఖీల్ చిత్రపటానికి నివాళు లర్పించిన నాయకులు

గుండెపోటుతో అకాల మరణం చెందిన కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖీల్ పార్థీవ దేహానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పించినారు, మైనారిటీ నేతగా అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం ఆశీస్సులు పొందిన సయ్యద్ అఖిల్ కాంగ్రెస్ పార్టీలో ఒక బాధ్యత గల నాయకునిగా వ్యవహరించినారని, మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నేతగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖిల్ అకాల మరణం చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చర్ల పద్మ, రహమతు హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మునిగంటి అనిల్ ,శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి, నిహాల్, విక్టర్, రామిడి తిరుపతి, మామిడి అనిల్ కుమార్, సలీముద్దీన్, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, సొల్లు బాబు, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, పంజాల స్వామి గౌడ్, సిరాజుద్దీన్, దన్ను సింగ్, ములకల కవిత, భారీ, ములుగు ప్రకాష్, సిరిపురం నాగప్రసాద్, చాంద్, గడ్డం విలాస్ రెడ్డి, పెద్దగారి తిరుపతి, వెన్నం రజిత రెడ్డి, స్వప్నశ్రీ ,ఊరడి లత, కంరుద్దిన్, కుర్ర పోచయ్య, హస్తపురం రమేష్, నూనె గోపాల్ రెడ్డి, హస్తపురం తిరుమల, యనమల మంజుల, మాలోతు మహాలక్ష్మి, షబానా మహమ్మద్ ,అనీఫ్, వంగల విద్యాసాగర్ ,నాగుల సతీష్, ఇమామ్ ,బషీర్, పరదాల లింగమూర్తి, మామిడి సత్యనారాయణ రెడ్డి, నెల్లి నరేష్ , అమీర్ ,జీడి రమేష్ ,కుంభాల రాజకుమార్, పోరండ్ల రమేష్, ఖలీల్ ,జీలకర్ర రమేష్, అజీమ్, పర్వత మల్లేశం, గంగుల దిలీప్ ,ముక్క భాస్కర్ ,బత్తిని చంద్రయ్య గౌడ్, ఎలగందుల మల్లేశం, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస, చింతల కిషన్, భశెట్టి కిషన్, వీర దేవేందర్, మిరాజ్, హిజ్రా, పొలాస వాసు, జ్యోతి ,ఎస్డి అజ్మత్, దామోదర్, బాబుల్ వర్మ, బోనాల మురళి, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరామ్, శ్రీరాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో శనివారం నీళ్ల ట్యాంకర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఇటీవల వేసిన సిసి రోడ్డుకు వాటర్ ట్యాంకర్ ను నడుపుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ జంబు శ్రీనువాస్ (43) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మధుసూదన్ రావు పరిశీలించి మృతుని భార్య దేవక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి కూమరుడు మధుకర్, కూతురు నిరోష ఉన్నారు.

## విద్యార్థినులను ప్రోత్సహించేందుకు నగదు ప్రోత్సాహకం

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందజేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా క్రీడలలో ఆసక్తి చూపుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్న జిల్లా విద్యార్థినులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బహుమతి క్రింద నగదు పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 మండలాల వారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వం లో నిర్వహించిన క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది బాలికలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 3 వేల 300 రూపాయలు ప్రోత్సాహకం చొప్పున చెక్కులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, పి.ఈ.టీ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ధ్వజస్తంభ పున ప్రతిష్ట పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ శ్రీ సంతాన వేణ ుగోపాలస్వామి ఆలయ ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం ఏప్రిల్ 3,4,5 తేదీలలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం గా ధ్వజ స్తంభ నిర్మాణ పనులు మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి , ఎంపీటీసీ కొట్టే సందీప్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య ఆధ్వ ర్యంలో ధ్వజస్తంభ పున: ప్రతిష్ట కు సంబంధించిన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. కావున ఏప్రిల్ 3, 4, 5 తేదీలలో జరిగే కార్యక్రమానికి గ్రామస్తులు మరియు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు.

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు అని పలువురు తోటి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అన్నారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని ఆరంభించాల్సిన అవసరం ఉంటుం దని వక్తలు అన్నారు. కమాన్ పూర్ మండల విద్యాధికారి పల్లేపాటి సంపత్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం కమాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తన జీవిత కాలంలో పని చేసి విరమణ అనంతరం ప్రశాంత జీవి తాన్ని తన కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. తన విధి నిర్వహణ బాధ్యతల్లో విద్యార్థులను ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చినారన్నారు. ఆయన ఆశయ సాధనలో మేము.. మా ముందు రాబోయే ఉపాధ్యాయులు ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.సరల రిటైర్డ్ హెచ్ఎం రవీందర్ సారయ్య రామ్మోహన్ రావు సాయి రెడ్డి జి సత్యనారాయణ రెడ్డి రాజేశ్వరరావు రాజేశ్వరరావు మొగరం సుధాకర్ రాంబాబు రాంబాబు సతీష్ రమేష్ నఫీజ్ పాష శంకర్ వెంకటస్వామి రజని వందన రజిత కుమారి తులసి లీల ఉపా ద్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ కుమార్ ను గెలిపించాలని ఆలయంలో పూజలు

### - ప్రచారం ప్రారంభించిన బిఆరెస్ నేతలు

**సూర్య, చొప్పదండి**

పంచమి పర్వదినం పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన్పల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం శ్రీశ్రీ శివకేశవ ఆలయంలో బిఆరెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గా స్మార్ట్ సిటీ, కేబుల్ బ్రిడ్జి సైనిక్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్ కుమార్ భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధ్యానం తరలించాలని అన్నారు దళారులను నమ్మి మోసపో వద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సంపత్ రావు చరణ్ డి ఎస్ ఓ వెంకటేశ్వరరావు డిపిఎం విజయభారతి తహసీల్దార్ మునిందర్ ఏపిఎం రాజయ్య ఆర్ ఐ తిరుపతి సిసి కృష్ణమోహన్ ఏఈఓ ప్రశాంత్ మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి

### - ప్రజల భద్రతకు భరోసాగా పోలీసు కవాతు

### - జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి

**సూర్య, వీణవంక**

రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా తమ ఓటు ను నిర్భయంగా వినియోగించుకోవాలని జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి అన్నారు. శనివారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో భద్రత దళాల జవాన్ల కవాతు నిర్వహించబడింది. ఈ సందర్భంగా జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తే తమకు సమాచారం అందించాలని, ఎన్నికల నియామవళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ఒక పార్టీ ఇంకొక పార్టీ పై సామాజిక మాధ్యమాల్లో ఇబ్బందికర ఆరోపణలు చేసిన చర్యలు తప్పవని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకుకు విఘాతం కలగకుండ ఓటును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకొనేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు, పోలీసులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు అందజేత

**సూర్య శంకరపట్నం**

మండలంలోని ధర్మారం గ్రామ నివాసి దేవునూరి భూమయ్య -నర్సమ్మ గార్ల కుమార్తె(శ్యామల )వివాహం శనివారం రోజున జరిగింది ఈ సందర్భంగా కరీంనగర్ డైరీ సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ కళ్యాణ వేదికలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతిరెడ్డి వెంకట్ రాజిరెడ్డి, కార్యదర్శి కృష్ణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.